## ఘనంగా మైసమ్మకు బోనాలు



అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్న మహిళలు

దౌల్తాబాద్, డిసెంబర్ 23,(ప్రభాతవార్త): దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామదేవత అయిన మైసమ్మకు బోనాలను సమర్పించారు, అల్లాపూర్ గ్రామంలోని ఊరిచివర ఉన్న చెరువు కట్టపై కొలువుదీరిన మైసమ్మతల్లికి మహిళలు బోనాలను పసుపు- కుంకుమ,వేపకొమ్మలతో అలంకరించి ఆటపాటల తో డబ్బుల చప్పుల్లతో గ్రామ వీదుల గుండా బయలుదేరి ఊరిచివర కొలువుదీరిన అమ్మవారి చెంతకు చేరుకొని తమ మొక్కులను సమర్పించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుతూ అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, గ్రామస్థులు,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## జిల్లా స్థాయి యువజనోత్సవాలు...

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) : జాతీయ యువజన ఉత్సవాలు 2023లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, రంగారెడ్డిజిల్లా కార్యాలయం వారు శుక్రవారం తెలిపారు. జానపద సంగీతం, జానపద నృత్యం, ఉపన్యాసం, వక్తృత్వం, కబడ్డీ మొదలగు అంశాలపై పోటీలునిర్వహిస్తునట్లు వారు పేర్కొన్నారు. వచ్చే నెల 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జరుగనున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా 15 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన రంగారెడ్డి జిల్లా యువతీ యువకులు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులని వారు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలిపొందిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హులుగా ఎన్నికవుతారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో ప్రథమ బహుమతి గెలిపొందిన వారు జాతీయ స్థాయిలో పోటీలకు పాల్గొనవలసి ఉంటుందని అన్నారు. ఆసక్తి కలిగిన యువ కళాకారులు తమ బయోడేటాతో వచ్చే నెల 2వ తేది లోపు సంబంధిత జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సంప్రదించాలని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్వాసనే గమనిస్తూ ఇబ్బందులు లేకుండా జీవించవచ్చు

### -ధ్యాన గురువు బ్రహ్మర్షి పత్రీజీ



సమావేశంలో మాట్లాడుతున్న పత్రీజీ స్వర్ణమాల

కడ్తాల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ శివారులోని మహేశ్వర మహా పిరమిడ్ (కైలాసపురి)లో ప్రపంచ మహిళా ధ్యాన మహాచక్రం-4, ధ్యాన మహాయాగం 3వ రోజు ఘనంగా కొనసాగుతుంది. పిరమిడ్‌కు రోజురోజుకు ధ్యానుల తాకిడి అధికమవుతుంది. ఇతర ప్రాంతాల నుండి ధ్యానులు వేలాదిగా తరలిస్తున్నారు. ధ్యాన మహిళా మహాచక్రం-4 శుక్రవారంతో 3వ రోజుకు చేరుకుంది. ఉదయం 5గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రాతఃకాల ధ్యానం అనంతరం ధ్యానులను ఉద్దేశించి ధ్యాన గురువు స్వర్ణమాల పత్రీజీ మాట్లాడుతూ పీఎస్ఎస్ఎం నేడు విశ్వ ప్రపంచవ్యాప్తమైందన్నారు. శ్వాసనే గమనిస్తూ ఉంటే ఎన్ని రోజులైనా ఎన్ని సంవత్సరాలైనా హాయిగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవించవచ్చని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ప్రపంచిక ఎదుగుదలతో పాటు అధ్యాత్మిక ఎదుగుదల ఉండాలన్నారు. అన్నదాన కార్యక్రమంలో ప్రతీజీ కుమార్తెలు పరిణిత పత్రీ, పరిమళ పత్రీలు పాల్గొని అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. వేధికపై పలువురు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ధ్యానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, పత్రీజీ కూతుళ్లు పరిణత పత్రీజీ, పరిమళ పత్రీజీ, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సాంబశివరావు, హన్మంత్‌రాజు, బాలకృష్ణ, నవకాంత్,జయశ్రీ శ్రీరామ్, గోపాల్, దామోదర్‌రెడ్డి, మాధవి, లక్ష్మి, జ్యోతి, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

# రైతుల పాలిట శాపంగా మారిన కేంద్రం

**-మేడ్చల్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసనలు**

**-పాల్గొన్న ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు**

### మేడ్చల్ జిల్లాలో

**మేడ్చల్, డిసెంబర్ 23. ప్రభాతవార్త :** రైతుల ప్రాణాలకు సంకటంగా మారి, రైతన్నకువ్యతిరేకంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం గద్దె దిగాల్సిన సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విదానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గాను మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారికి ఆనుకుని వివేకానంద విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అవసరం వచ్చినప్పుడల్లా అన్నంపెట్టే రైతన్నను ఇబ్బంది పాలు చేస్తున్న ప్రధానమంత్రి మోడీ వెంటనే గద్దె దిగాలని, బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుండి తరిమి కొట్టే రోజులు త్వరలో రానున్నాయని ఆయన అన్నాడు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతుల పక్షపాతిగా ఉంటూ రైతులకు అనూహ్య పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతుంటే మోడీ మాత్రం తెలంగాణ రైతలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పండించిన పంటను కేంద్ర ప్రభుత్వం కొనాలని ఎన్నో నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేసి, డిల్లీలో ధర్నా చేసినా కూడ కేంద్రం పట్టించుకోలేదని, చివరకు రాష్ట్ర ప్రభుత్వమే రైతులను ఆదుకున్నదని అన్నారు. నేడు రైతులు పండించిన దాన్యాన్ని ఆరబోసుకునేందుకు రోడ్లే శరణ్యమౌతున్నాయని, తద్వారా ప్రమాదాలు జరిగి రైతులు ప్రాణాలు పోతున్నాయని ఆరోపించాడు.రాష్ట్రం నుంచి గెలుపొందిన బిజెపి ఎంపీలు రాష్ట్రానికి ఏమి తేలేదని, ఒకడు బాండ్ల దొంగ కాగా మరొకడు బట్టబాజి అని, ఇంకొకడు కేంద్ర మంత్రిగా ఉండి ఏమి లాభమని, ఇంతవరకు తెలంగాణ సమాజానికి వారు ఏమి చేశారో చూపాలని సవాలు విసిరాడు. రైతులు తమ న్యాయమైన కోరికలు తీర్చాలని కోరితే పంజాబ్‌కు చెందిన ఎంతో మంది రైతులను పొట్టన బెట్టుకున్న పాపం బిజెపిదేనని, రైతుల పట్ల ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న బిజెపిని దేశంలో బీఆర్ఎస్ పార్టీ బొందపెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, కార్పోరేషన్ మేయర్లు వెంకట్‌రెడ్డి, మేకల కావ్య, మున్సిపాలిటీల చైర్మన్‌లు లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, పావణి జంగయ్య యాదవ్, ఎంపిపిలు ఎల్లుబాయి, ఇందిరా లక్ష్మీనారాయణ, జడ్పిటిసిలు శైలజా విజయనందరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్ మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, నరేందర్, దేవ, జయపాల్‌రెడ్డి, మల్లిఖార్జున్ ముదిరాజ్, రామస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, కౌడె మహేష్, సత్యనారాయణ, రణదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాలో

**వికారాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి బీజేపీ కి భయం చుట్టుకుందని, బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకే అధినేత కేసీఆర్ ఢిల్లీలో పాగా వేశారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను బీఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ, తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు మిగతా రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కేసీఆర్ బయల్దేరారని, అలా చేసినట్లైతే బీజేపీ ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై కక్షగట్టి ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనను నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలే తీసుకుంటుందని మండిపడ్డారు. బీజేపీ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ అని, రైతులను అక్కున చేర్చుకునే పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసి రైతులను బిచ్చగాల్లను చేసి కార్పోరేట్ వాళ్లకు అప్పగించే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఇప్పటి నుంచి బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఉపేక్షించే ప్రసక్తి లేదని, రైతుల ప్రక్షాన ఉండి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు కేసీఆర్, కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ముద్ద దీప, నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్, సుభాన్‌రెడ్డి, రవీందర్, ఎర్రవల్లి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లాలో

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కేంద్రం రాజకీయంగా ఎదుర్కొలేకనే రాష్ట్రాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందని రైతు బంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ముఖ్యకూడలిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు ధర్నా కార్యక్రమాలు నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేసిందని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదిగిందని వారు కొనియాడారు. నేడు కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిని చూసి ఓర్వలేని కేంద్రం రాజకీయంగా ఎదుర్కొలేకనే రాష్ట్రాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందని వారు ఆరోపించారు. రైతు బంధు, రైతు భీమా, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా లాంటి పథకాలు అమలు చేసి రైతులను విశేష సేవలు అందిస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రమేనని సగర్వంగా తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన కల్లాల నిధులను విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం కక్షన సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. బీజేపీ చేస్తున్న కుట్రపురిత రాజకీయాలను ఎదుర్కొవడానికి దేశ వ్యాప్తంగా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుందని, కేంద్రం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్, లక్ష్మారెడ్డి, ఎంపీపీలు కృపేష్, నర్మద, మండల రైతు బంధు కో ఆర్డినేటర్లు మొద్దు అంజిరెడ్డి, బుస్సు పు ల్లారెడ్డి, కొంగల్ల జోగిరెడ్డి, డీసీసీబీ వైస్ ఛైర్మన్ సత్తయ్య, సింగిల్ విండో చైర్మన్లు టేకుల సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, నాయకులు ఆకుల యాదగిరి, చిలుకల బుగ్గరాములు, కర్నాటి రమేష్‌గౌడ్, చీరాల రమేష్, కిష న్‌గౌడ్, సిద్దంకి కృష్ణారెడ్డి, జంగయ్య, అమరేందర్‌రెడ్డి, ఏనుగు భరత్‌రెడ్డి పాల్గొన్నారు.



మేడ్చల్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, ఆ పార్టీ నేతలు



మోదీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఆనంద్, మహేష్‌రెడ్డి



. నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నియోజకవర్గంలో 4ఏళ్లలో రూ.74.50కోట్ల కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి**

షాద్‌నగర్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) :

పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారంగా మారొద్దన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, గడిచిన 4 సంవత్సరాల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలో 74.50 కోట్ల కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్‌నగర్, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో ఏ ఆడ బిడ్డ పెళ్లికి తల్లిదండ్రులు కష్టపడొద్దన్న లక్ష్యంతో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు తీసుకొచ్చి పేదింటి ఆడపిల్ల పెళ్లికి పెద్దన్నలా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. గడిచిన ఈ నాలుగు సంవత్సరాల్లోనే షాద్‌నగర్ నియోజకవర్గంలోని పేద ఆడపిల్లల పెళ్లిల కానుకగా రూ.74.50 కోట్ల కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యేను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదిగిందని, రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అందడం లేదని ఆమె పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఉచిత షుగర్, బీపీలకు పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యాలను సంరక్షిస్తున్న ఘనత కేసీఆర్‌దేనని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఏలాంటి రవాణా చార్జీలు లేకుండా 102 వాహనాన్ని కేటాయించడం గొప్పవిషయం అని అన్నారు. మహిళల్లో రక్తహీనత గుర్తించి వారికి న్యూట్రిషన్ కిట్ ఇస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఆమె కొనియాడారు. దేశంలో బీజేపీ పార్టీ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని దేశ నలుమూలలకు విస్తరింపజేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఖాయమని ఆమె అన్నారు. అంతకుముందు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్‌నగర్ కార్యక్రమం అనంతరం జిల్లెడ్ చౌదరిగూడెం గ్రామంలో నూతనంగా దాత సహకారంతో నిర్మించిన పాఠశాల గదులను ప్రారంభించడానికి ఎమ్మెల్యేతో కలిసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఆర్డీఓ రాజేశ్వరి, ఎంపీపీలు ఇద్రిస్, పిన్నిటి మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, వైస్ ఎంపీపీ మౌనిక, ఫరూఖ్‌నగర్ ఒడల తహసీల్దార్ గోపాల్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు.

## ప్రజా పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) :** పేద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. శుక్రవారం మహేశ్వరం మండలం పరిధిలోని మంచన్‌పల్లి చౌరస్తాలో ఉన్న పద్మావతి గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నిరుపేదలైన ప్రజలు వేల మంది ఉన్నారని వారందరికీ ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆయన మండి పడ్డారు. ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ప్రభుత్వ భూములలో భూదాన భూములలో సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్థలాలకు ఇస్తామని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న భూ అక్రమ దారులపై కేసులు పెట్టి అట్టి భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఏ రవీంద్ర చారి మాట్లాడుతూ... సీపీఐ ఆధ్వర్యంలో ఈ జిల్లాలో అనేక భూ పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు గుడిసెలు వేసి పట్టాలిప్పించిన ఘనత సీపీఐ పార్టీదేనని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో ఊదరగొట్టే హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు సీపీఐ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, వెంకటరమణారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు దత్తునాయక్ బాతరాజు నరసింహా, గణేష్, బాలాపూర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** సీపీఐ మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ కమిటీని శుక్రవారం నూతనంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్‌గా దత్తునాయక్, కో కన్వీనర్లుగా పల్నాటి యాదయ్య, వెంకటరమణారెడ్డి, వీరితో పాటు మరో 21 మందిని కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు.

## మన ఊరు-మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని టిఎస్ ఈడబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నవాపేట్ మండలం పరిధిలోని మాదారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మంచి విద్యను అందించేందుకు అన్ని మౌలిక సౌకర్యాలతో కూడిన వసతులను కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.పాఠశాలలో 58మంది విద్యార్థులు ఉన్నప్పటికి తొమ్మిది లక్షల వ్యయంతో పాఠశాల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ప్రహరీ గోడను నిర్మంచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.చైర్మన్ పాఠశాలల గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువు బాగా చెబుతున్నారా మీరు మంచిగా చదువుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా అదన పు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి,ఎంపిడివో సు మిత్రమ్మ,మండల విద్యాశాఖ అధికారి గోపాల్,ఎస్ఎంసి చైర్మన్ లావణ్య ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులుప్రమీల,గ్రామపంచాయతీ కార్యదర్శి, లావణ్య,పాల్గొన్నారు.

### రైతుబంధు యాసంగి పంటకు దరఖాస్తు చేసుకోండి

**దోమ.డిసెంబర్ 23 ప్రభాతవార్త :** కొత్తగా భూమి పాసుపుస్తకాలు వచ్చిన రైతులు రైతుబందుపథకానికి దరఖాస్తు చేసుకోవాలని దోమ మండల వ్యవసాయ అదికారి ప్రబాకర్‌రావు తెలిపారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ... 2022-23 యాసంగి పంటకు ఈనెల 20 తేది వరకు కొత్తగా భూమి అమలు అయ్యి ధరణిలో డిఎస్అయ్యివారుకూడ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసి వానాకాలంలో రైతుబందువచ్చినవారు అవసరం లేదని తెలిపారు.దరఖాస్తు చేసుకొనేవారు 1,భూమి పాసుపుస్తకం లేదా డిజిటల్‌సంతకంపేపరు 2, ఆదార్‌కార్డు 3,బ్యాంకు పాసుపుస్తకం 4,దరఖాస్తు పారంతో ఆయా గ్రామాల్లో ఉన్న వ్యవసాయ విస్తరణ అదికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

## ఘట్‌కేసర్ కేశవనగర్‌లో దేవాలయ భూమి అన్యాక్రాంతం

**-అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వంతో రక్షణ కరవు**

**-ప్రహరీగోడ నిర్మాణం..పట్టించుకోని అధికారులు**

**-నాయకుల అండతో సామాజికస్థలాలు కనుమరుగు**

ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతమవుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారుల అండదండలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పలు వెంచర్లలో పార్కు, రోడ్డు, దేవాలయాలు, సామాజిక స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. తాజాగా ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని కేశవనగర్‌లో దేవాలయానికి చెందిన స్థలంలో కొందరు ప్రహారిగోడ నిర్మించి ఆక్రమించారు. సర్వేనంబర్లు 90, 91, 92, 93, 94, 95లలోని 58 ఎకరాలలో 1969 సంవత్సరంలో కేశవనగర్ పేరుతో లేఔట్ చేసి దాదాపు 1,500 ప్లాట్ల వరకు ఏ, బి, సీ బ్లాకులుగా చేసి స్థలాలు విక్రయించారు. సి-బ్లాకులోని ప్లాటు నంబర్లు 840, 843, 844, 845, 846ల పక్కనే లేఔట్ చివరన దేవాలయానికి దాదాపు 2,000 గజాల స్థలాన్ని కేటాయించారు. లేఔట్‌లో ఈస్థలానికి టెంపుల్ అని మార్కు చేసి ఉన్నప్పటికి కొందరు ప్లాట్ల యాజమానులు ఆక్రమణకు ప్రయత్నాలు చేశారు. 846 నంబర్ యాజమాని పక్కన ఉన్న దేవాలయ భూమిలో దాదాపు 180 గజాల వరకు ఆక్రమించి చుట్టూ ప్రహారిగోడ నిర్మించారు. గతంలోనే కీసర మండలం రాంపల్లి దాయర పరిధిలో మోడీ షెల్టర్స్ సంస్థ గోల్డెన్‌కౌంటీ పేరుతో 137 విల్లాలు నిర్మించి అమ్మకాలు చేసింది. ఈవెంచర్‌కు అప్రోచ్‌రోడ్డు లేకపోవడంతో కేశవనగర్ ప్రధానరోడ్డును 45 అడుగుల రోడ్డుగా చూపించి పక్కనే ఉన్న దేవాలయ స్థలంలోని 800 గజాలలో సిసి రోడ్డు నిర్మాణం చేసి గోల్డెన్‌కౌంటీకి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేసుకున్నారు. దేవాలయ స్థలం కబ్జా చేసి రోడ్డు వేసుకున్నారనే ఫిర్యాదుపై హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు నామ మాత్రం విచారణ జరిపి వదిలేశారు. కాగా తాజాగా దేవాలయ స్థలం మరోసారి ఆక్రమణకు గురి కావడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రహారిగోడ నిర్మించి గోడకు దేవాలయ భూమి పరిరక్షణ సమితి పేరుతో బోర్డు ఏర్పాటు చేశారు. దేవాలయభూమిని పరిరక్షించి ఫెన్సింగ్ వేయాల్సింది అధికారులు కాగా అందుకు బిన్నంగా ప్లాట్ల అసోసియేషన్ సభ్యులు గుడి స్థలంలో గోడ నిర్మించుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2000 గజాలు ఉన్న గుడి స్థలం మోడీ నిర్మాణ సంస్థ ఆక్రమణతో పాటు తాజాగా కొందరు ప్లాట్ల అసోసియేషన్ పేరుతో కబ్జా చేయడంతో దేవాలయ స్థలం కుశించుకుపోతుంది. లేఔట్‌లో ప్రజావసరాలకు కేటాయించిన స్థలాల పరిరక్షణకు మున్సిపల్ అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కబ్జా దారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారే ఆరోపణలు వస్తున్నాయి. దేవాలయ భూమి ఆక్రమణకు సంబంధించి కొందరు ప్లాట్ల యాజమానులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో జీపీ పరిధిలో వెంచర్లలో దేవాలయం, పాఠశాల, పార్కు, సామాజిక స్థలాలు కేటాయించగా అధికారులు గుర్తించి ఫెన్సింగ్ వేయకపోవడంతో లేఔట్ చేసిన పట్టాదారులు, జీపీఓ హోల్డర్లు, నాయకులతో కుమ్మక్కై అక్రమంగా ఇతరులకు బైనంబర్ వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంచర్లలో సామాజిక స్థలాలను కాపాడాల్సిన మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడి స్థలంలో గోడ నిర్మాణం చేసిన వ్యవహారం పట్టణంలో చర్చనీయంగా మారింది.



ఘట్‌కేసర్ మున్సిపల్ కేశవనగర్‌లో దేవాలయ స్థలంలో ప్రహరిగోడ నిర్మించిన దృశ్యం

### ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ వివరణ

కేశవనగర్‌లో గుడి స్థలం ఆక్రమణపై ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డిని వివరణ కోరగా స్థలాన్ని పరిశీలించామని అక్కడ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు అనధికారికంగా ఈలేఔట్ చేశారని సామాజిక స్థలాలను లేఔట్ నిర్వహకులు పంచాయతీకి అప్పగించకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. గుడి స్థలం కబ్జాపై అదనపు కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని పూర్తి విచారణ జరుపుతున్నామని గుడి స్థలం ఆక్రమణ చేస్తే తగిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్‌లో నిధులు లేక సామాజిక స్థలాలకు ఫెన్సింగ్ వేయలేకపోతున్నామని, గుడి స్థలంలో దాతలు, ప్లాట్ల యాజమానులు ముందుకు వచ్చి దేవాలయం నిర్మించుకోవాలని ఆయన సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం - జిల్లా ఎంఆర్‌పిఎస్ నాయకులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 23, ప్రభాతవార్త

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యా నాయక్‌ను ఎంఆర్‌పిఎస్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఓను కలిసి ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతిపత్రాన్ని ఇవ్వటం జరిగింది. మేడ్చల్ జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని అన్నారు. జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ నివేధికను అనుసరించి పార్లమెంట్ సమావేవంలోనే కమిషన్ సిఫార్సులకు అనుగుణంగ తీర్మాణం ఆమోదించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. ఎస్సీలో ఉండే 59 ఉపకులాలు వారి వారి జనాభాకు అనుగుణంగ సామాజిక న్యాయం చేయాలని, అందుకు తప్పనిసరిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్‌మాదిగ, జిల్లా నాయకులు బి.శంకర్, చంద్రశేఖర్, ఎన్.శ్రీనివాస్, బి.స్వామి, ఆర్.యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ లింగ్యానాయక్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసిన ఎంఆర్‌పిఎస్ నాయకుల దృశ్యం

## సూపర్‌వైజర్ కవితకి సన్మానం



**తలకొండపల్లి డిసెంబర్23,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలోని అంగన్‌వాడీ స్కూల్లో నూతనంగా వచ్చిన సూపర్‌వైజర్ కవితకి సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం గర్భిణీలకు బిస్కెట్లు టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరలక్ష్మి రామాంజనేయులు,అంగన్‌వాడీ టీచర్ అనంతమ్మ, ఆశవర్కర్ శివలక్ష్మి,ఆయా భారతమ్మ,బాలింతలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదానం శిబిరం

**తలకొండపల్లి డిసెంబర్23,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఏరార్పటు చేసిన రక్తదానం శిబిరంలో 35మంది దాతలు రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని విజయంతం చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు జోగు రమేష్ 130 సార్లు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి,జిల్లా రెండ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి,ఉపాధ్యక్షుడు డాక్టర్ పాండు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి డిసెంబర్23,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన వద్దే జంగయ్య మరణించారు.ఈ విషయాన్ని రాజేందర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను ఉప్పల ట్రస్ట్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తి రఘు,సింహారెడ్డి, బాల్‌రాజ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబర్23,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్‌డి హాబీబ్ కుటుంబ సభ్యలను శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు.అదే గ్రామానికి చెందిన కుమ్మరి పండరాచిరి సతీమణి మృతి చెందాడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్‌లు హైమవతి రమేష్,విజయ కుమార్‌రెడ్డి,ఎంపిటిసి అంబాజీ,నాయకులు మండల కృష్ణయ్య,ఢిల్లీ కృష్ణయ్య,రాజేందర్,శరత్ చంద్ర శర్మ,రేణురెడ్డి, రాజు,జీవరత్నం, మచెందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చే పరోక్ష దైవాలు రైతులు

**-అన్నదాతలకు శుభాకాంక్షలు తెలిపిన వీర్లపల్లి**

**నందిగామ డిసెంబర్23,ప్రభాతవార్త :** లోకంలో ప్రజల ఆకలి తీర్చే పరోక్ష దైవాలు రైతులని వారికి బాసటగా నిలవడం మనందరి ప్రథమ కర్తవ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆయన రైతులందరికి శుభాకాంక్షలు తెలిపారు.స్వేదంతో సేద్యం చేసి,అందరి బతుకులకు అన్నం పంచుతున్న యావత్ రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతన్నలకు మేలు జరిగిందని,రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే కాంగ్రెస్ నినాదాన్ని తుచ తప్పక కాంగ్రెస్ పాటిస్తుందని తెలిపారు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరికి కల్గాలి

**-స్వాములకు అన్నదానం చేసిన సర్పంచ్ రాజు నాయక్**



అయ్యప్ప పూజల్లో సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి తదితరులు

**నందిగామ డిసెంబర్23,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తండా అయ్యప్ప స్వాముల శరణుగోషతో మారుమ్రోగింది. శుక్రవారం చాకలిధనిగుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ నూతన స్వగృహంలో స్వాములకు అన్నదానం చేశారు.అంతకు ముందు నూతన స్వగృహంలో గురుస్వాములు ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు సర్పంచ్ కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికి ఉండాలని అందరికి మంచి జరగాలని సర్పంచ్ రాజు నాయక్-లలిత దంపతులు వేడుకున్నారు.ఈ వేడుకల్లో జెట్టావత్ జాంప,తార్యా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ చారి,గురుస్వాములు రంగాపూర్ లక్ష్మణ్,నాగేష్,రాజశేఖర్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,స్వాములు జెట్టావత్ శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల ధర్నా

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):** తమ పాఠశాలలో ఉపాధ్యాయులను నియవమించాలని డిమాండ్ చేస్తు మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. శుక్రవారం పాఠశాల సమయంలో విద్యార్థులు రోడ్డుపై ధర్నా చేశారు. తమ పాఠశాలలో తెలుగు, సాంఘీక శాస్త్రం బోదించాల్సిన ఉపాధ్యాయులు లేరని వారు తెలిపారు. అలాగె హింది, గణితం బోదించే ఉపాధ్యాయులు డిప్యూటెషన్‌పై వెల్లినట్లు వారు వివరించారు. పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు లేకపోతే విద్యాభ్యాసన ఎలా చేయాలని వారు అన్నారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల కమిటీ చైర్మన్ బాల్‌రాజు విద్యార్థుల సమస్య మంత్రి సబితాఇంద్రారెడ్డికి తెలియజేస్తానని తెలడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. అనంతరం మండలానికి వచ్చిన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి పెద్ద ఎల్కిచర్ల పాఠశాలలో ఉపాధ్యాయులను నియవమించాలని వినతిపత్రం అందజేశారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన

**-తలకొండపల్లి సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**





**తలకొండపల్లి డిసెంబర్23,ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బోధన పద్ధతులు ప్రైవేట్ పాఠశాల దీటుగా బోధన పద్ధతులు ఉన్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బోధన పద్ధతులపై టిఎల్ఎం మండల సమావేశం నిర్వహించారు.ఎంఈఓ సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనను తప్పనిసరి చేసి బోధిస్తున్నామన్నారు.ప్రైవేటు పాఠశాలలో మాదిరిగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉన్నత విద్యను అందిస్తున్నామని ఈ సందర్భంగా చెప్పకొచ్చారు.అనంతరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను వారు పరిశీలించారు.మండల స్థాయి మొదటి బహుమతిగా యుపిఎస్ మెదక్‌పల్లి,రెండో బహుమతిగా యుపిఎస్ దేవునిపడకల్ ,మూడో బహుమతిగా యుపిఎస్ చుక్కాపూర్ పాఠశాలలు ఎంపికయ్యాయి.గణిత విభాగంలో దేవుని పడకల్,చుక్కాపూర్, చీపునుంతల పాఠశాలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలకు ఎంపికయ్యాయి. ఇంగ్లీష్ విభాగంలో దేవుని పడకల్,తలకొండపల్లి,తుమ్మలకుంట తండా పరిసరాల విజ్ఞానం విభాగంలో తలకొండపల్లి,దేవుని పడకల్,చౌదర్‌పల్లి పాఠశాలలో ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానాలకు ఎంపికయ్యాయి.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమల నిర్మల శ్రీశైలం గౌడ్,ఎంఈఓ సర్దార్ నాయక్,అధికారి శంకరయ్య,ప్రధానోపాధ్యాయులు జగదీష్,చల్మా రెడ్డి,రామనాథం,మాజీ ఎంపిపిలు శ్రీనివాస్ యాదవ్,లక్ష్మీదేవి,రఘురాములుతోపాటు గ్రామాల సర్పంచ్‌లు, మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### మెదక్‌పల్లి పాఠశాల ఎంపికి పట్ల హర్షం

తలకొండపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన బోధనా అపకరణ స్టాల్స్‌ల ఏర్పాటులలో మెదక్‌పల్లి యుపిఎస్ పాఠశాల ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు,ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి,శోభారాణిలను పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ సర్దార్ నాయక్ అభినందించారు.

# అధికారులు గైర్హాజరైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయండి

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):**
ప్రతి మూడు నెలలకు ఒక్క సారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని లేని యెడల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రైతు వేదికలో ఎంపిపి యాదమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్‌లు తమ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని సభా దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందిచిన సంబధిత అధికారులు ఈ నెల 15వ తేది నుంచి నీటి సరఫరలో కొంత జాప్యం జరగిందని వివరించారు. తమ గ్రామాల్లో గత కొన్ని నెలల నుంచి నీటి సమస్య ఉందని సభ్యులు తెలిపారు. సమస్య తెలుసుకుని పూర్తి స్థాయిలో పరిష్కారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మండలంలోని చౌదరిగూడ, ఎదిర, పెద్ద ఎల్కిచర్ల గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికల డబ్బులు ఇప్పటి వరకు రాలేదని సభ్యులు తెలిపారు. సంబంధిత అధికారులు సభలో లేకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు లేకుండ సభా నిర్వహిస్తే సభ్యులకు సమాదానం చేప్పలేమని అధికారు తీరును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెల్లాలని ఎంపిడిఓను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలకు రోడ్లు మంజురు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం లాల్ పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి, చేగిరెడ్డి ఘనాపూర్ చౌరస్తా నుంచి గాలిగూడ వరకు రీ బీటి పనులు జరుగుతున్నట్లు వివరించారు. చౌదరిగూడ గ్రామంలో డబుల్ సిసి రోడ్డు పనులు పూర్తి చేసి డివైడర్ ఏర్పాటు చేసి గ్రామాన్ని సుందరంగ మార్చాలని సర్పంచ్‌కు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ బంగారు స్వరూప, పీఎసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ మహెష్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సుజాతమోహన్‌రెడ్డి..?

**-మార్కెట్ కమిటీ సభ్యుల ఎంపికకు కసరత్తులు**
**-ప్రభుత్వానికి ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సిఫారసు లేఖ**



కొడంగల్ మార్కెట్ కమిటీ కార్యాలయం

**కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త**
కొడంగల్ మార్కెట్ చెర్మేన్‌గా దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ బాయికాడి మోహన్‌రెడ్డి సతీమణీ సుజాతమోహన్‌రెడ్డిని ఎంపిక చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.మార్కెట్ కమిటీ చెర్మేన్ ఎంపికపై గతకొంత కాలంగా నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెరదింపనున్నారు.నూతనంగా ఏర్పాటైన కొడంగల్ మార్కెట్ కమిటీ చెర్మేన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో బొంరాస్‌పేట్ మండలానికి చెందిన జ్యోతికిషన్ రాథోడ్ కొనసాగారు.అయితే అమె పదవికాలం గత జులై నెలలో ముగియడంతో ఈ సారి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో ఆశావాహుల సంఖ్య నానాటికి పెరుగుతుంది.మరోపక్క అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో మార్కెట్ కమిటీ పాలకమండలి నియామకంపై ఎమ్మెల్యే తర్జన భర్జన పడుతున్నారు.ఎలాగైనా మార్కెట్ కమిటీ చెర్మేన్ పదవి కోసం దక్కించుకోవాలని ఎవరికి వారు తమదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.మార్కెట్ చెర్మేన్ పదవి తమకు ఇవ్వాలంటూ కొందరు కాదు తమకే కేటాయించాలంటూ మరికొందరు ఎవరికి వారు ఎమ్మెల్యే దగ్గర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.కొడంగల్ మార్కెట్ కమిటీ పాలకమండలి నియామకంపై ఎమ్మెల్యే కసరత్తులు ప్రారంబించినట్లు సమాచారం ఈమేరకు ఇటీవలే పలువురు ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చలు జరిపి ఆశావాహులకు నచ్చజెప్పినట్లు తెలుస్తుంది.ఈ మేరకు ఇటీవలే ప్రభుత్వానికి సిఫారసు లేఖను సైతం పంపినట్లు విశ్వసనీయ సమాచారం.అయితే నియోజకవర్గంలోనే సీనియర్ నాయకుడిగా దౌల్తాబాద్ మండలంలో పిలిస్తే పలికే నాయకుడిగా సౌమ్యుడిగా పేరొందిన మోహన్‌రెడ్డి సతీమణీ సుజాతరెడ్డి వైపే ఎమ్మెల్యే మొగ్గు చూపినట్లు తెలుస్తుంది.ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే మార్కెట్ కమిటీ పాలకమండలి నియామకంను ప్రకటించే అవకాశం ఉంది.

## వెలిజర్ల ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం ఎగ్జిబిషన్ ప్రదర్శన



ఉపాధ్యాయులకు మెమోంటోలను అందజేస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) :**
భవిష్యత్‌లో దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాడానికి ఇలాంటి ఎగ్జిబిషన్ కార్యాక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని పలువురు ప్రముఖులు, అధికారులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం ఎగ్జిబిషన్ ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఫరూఖ్‌నగర్ మండల ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంఈఓ శంకర్‌రాథోడ్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రదర్శన ప్రదర్శించడానికి తరలి వచ్చారు. కొంత మంది విద్యార్థులు కాగితాలతో 500 విభిన్నమైన కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... విద్యార్థులకు నచ్చిన రంగంలో రాణించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని వారు సూచించారు. ఒక్కో విద్యార్థిలో ఒక్కో ప్రతిభ దాగి ఉంటుందని, అది గుర్తించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉంటుందని, వారి ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఝూన్సీ లక్ష్మీ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానిక అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



విద్యార్థులతో ప్రీ క్రిస్మస్ వేడుకలు జరువుకుంటున్న దృశ్యం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలం టంగటూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు కేక్‌కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ.... పిల్లల్లో ఉత్సహన్ని నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసింహారెడ్డి, కవిత, అనిత, బీపాషా, సాలమ్మ, సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామి పథకంను రద్దు చేస్తే సహించం

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హెచ్చరిక**



చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, డిసెంబరు 23, ప్రభాతవార్త**
ఉపాధి హమి పథకంను రద్దు చేయాలని చూస్తే సహించేదిలేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హెచ్చరించారు.శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. చేవెళ్ల మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బైఠాయించారు. పిఎం మోడీ దీష్టీ బోమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రైతు వ్యతిరేకంగా విధానాలను తీసుకువస్తే మాత్రం పెద్ద ఎత్తున అందోళలను ఉధృతతం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుండగా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఉపేక్షించేది లేదన్నారు. రైతులను ఇబ్బందుల పాటు చేస్తున్న బిజెపి ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం అద్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అద్యక్షుడు శివారెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, రవీకాంత్‌రెడ్డి, నర్సింలు, సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

### మైలారం సుబ్రమణ్యంని పరామర్శించిన నాయకులు

**కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ ప్రజా సంఘం అధ్యక్షుడు మైలారం సుబ్రమణ్యం అనారోగ్యానికి గురయ్యారు. ఈవిషయం తెలుసుకున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యంను పరామర్శించారు. ఈసందర్భంగా వారు ఆయన అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని సమసమాజం కోసం పోరాడాలని ఆకాంక్షించారు.

### దేవరయాంజాల్‌లో విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త :** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలో ఉండి విద్యార్థులకు విద్యాబోధనను అందించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు.అయితే కొందరు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగ, ఉపాధ్యాయులుగ వ్యవరించారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో కష్టమైందోనని తెలిసిందని,విద్యార్థులకు అనుగుణంగ బోధన చేయాల్సి ఉంటుందని తెలుసుకున్నట్లు పలువురు ఆ పాత్రలో వ్యవరించిన విద్యార్థులు పేర్కొన్నారు.ఉపాధ్యాయ రంగంలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి బహుమతులను అందజేశారు.

## పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు వెంటనే ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టి ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో హైతాబాద్‌లో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. గ్రామాల్లో ఖాళీస్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.3లక్షలు వెంటనే ఇవ్వాలన్నారు. డిసెంబర్ 7వ తేది నుండి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులకు ఎంపిక చేయాలని అసెంబ్లీలో జీవో అమలు చేసిన ఇప్పటి వరకు ఏగ్రామంలో కూడా అధికారులు గ్రామ సభలు పెట్టిన పాపానపోలేదన్నారు. ఈప్రభుత్వం ఓట్ల కోసమే ప్రజలను మభ్యపెడుతుందన్నారు. 2018ఎన్నికల్లో ప్రతి లబ్ధిదారునికి ఖాళీ స్థలం ఉంటే రూ.5లక్షలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇస్తామన్న ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త పెన్షన్ల లిస్టు వచ్చిన కానీ ఇప్పటి వరకు వారికి పెన్షన్స్ అందలేవన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శేఖర , ఉపసర్పంచ్ చంద్రారెడ్డి, హైతాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గౌరీశ్వర్, జాహంగీర్, శ్రీరాములు, కుమార్, గౌస్‌పాషా, రవి, ఆంజనేయులు, యాదయ్య, చంద్రయ్య, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కురుమసంఘం మండల అధ్యక్షులు మద్దూరి పాండు తెలిపారు. శుక్రవారం బోడంపహాడ్ గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చెన్నయ్య, అధ్యక్షులుగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మహేష్, నర్సింలు, భీమయ్య, ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, కార్యదర్శులు మల్లేష్, నర్సింలులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపోల్ నర్సింలు, కార్యదర్శి ఒగ్గు రాజు, మండల యూత్ అధ్యక్షులు కూతురు మహేందర్, నాయకులు సత్యనా రాయణ, కృష్ణ, శ్రీనివాస్, శంకరయ్య, కారు చిన్నయ్య, మల్లేష్ ఉన్నారు.

## కనులపండువగా అయ్యప్ప స్వామి పడిపూజ



అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న సతీషన్ నాయర్ గురుస్వామి

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
స్వామియే శరణం అయ్యప్ప అంటూ షాబాద్ మర్మోగింది. షాబాద్ మండల కేంద్రంలో గురువారం రాత్రి నర్సింలు స్వామి ఏర్పాటు చేసిన బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురుబ్రహ్మ శ్రీసతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి సతీషన్ నాయర్ పాడిన పాటలకు భక్తులు మంత్రముగ్దులయ్యారు. ఆయా గ్రామాల స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీనివాసుని కళ్యాణం



శ్రీనివాసుని కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శ్రీశ్రీనివాసుని కళ్యాణం కన్నుల పండువగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల నడుమ, భాజభజింత్రిల మధ్య, వేద పండితులు శ్రీనివాసులు, శ్రీదేవి, భూదేవి వారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాస్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ ఆశోక్, నాయకులు పొన్న వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరీశ్వర్, రఘురాం, నారాయణ, శేఖర్, స్వామివారి కళ్యాణం చూడడానికి భక్తులు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## కేంద్రం సొమ్ముతోనే రాష్ట్రం సోకులు : పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

**కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు కేంద్రానికే అని రాష్ట్రం ప్రభుత్వం ఒప్పుకోవాలని, కేంద్రం సొమ్ముతోనే రాష్ట్రం సోకులు పడుతుందని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... రైతన్న నిర్మించుకున్న కల్లాలపై కేంద్రం నిధులు ఖర్చులకు లెక్కలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలుకుదేనికని ప్రశ్నించారు. కేంద్రం క్షేత్రస్థాయిలో జరిగిన కల్లాల నిర్మాణాలపై ఖర్చులు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలకు దిగుతుండడం శోచనీయమన్నారు. అభివృద్ధి పనుల్లో మొత్తం రాష్ట్రం నిధులే అని గొప్ప చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు కేంద్రానివే అని ఒప్పుకోవాలని సూచించారు. కేంద్రం సొమ్ములతో రాష్ట్రం సోకులు పడుతుందని విమర్శించారు. కల్లాల నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇచ్చిన డబ్బులకు లెక్కలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వం ఉలికిపాటు దేనికని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో కోడిచెర్ల సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి : ఎఓ రమేశ్

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కొత్తగా పట్టాదారు పాసుబుక్స్ 20డిసెంబరు2022వరకు అందిన వారు రైతుబంధు యాసంగి 2022-23కోసం ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన వారు గతంలో రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోని వారు రైతుబంధు పథకం పొందటానికి ధరఖాస్తులు ఎఇఓ వద్ద చేసుకోవాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్ సూచించారు. శుక్రవారం ఆయన పేర్కొంటూ గడిచిన వానాకాలంలో బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ఇచ్చి, రైతుబంధు వచ్చి ఉన్న రైతులు మళ్లీ ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుబంధు పొందటానికి ధరఖాస్తు, భూమి పాసుబుక్ జిరాక్స్ లేదా ఎంఆర్‌ఓ డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాసుబుక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రెవెన్యూశాఖ నుంచి ధరణి నుండి వచ్చిన సమాచారం ప్రకారమే యాసంగి 2022రైతు బంధులో వ్యవసాయ శాఖ వారు సమాచారం పొందుపరిచారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తాండూరులో క్రిస్మస్ కిట్స్ పంపిణీ



**తాండూరు టౌన్ డిసెంబర్23,ప్రభాతవార్త :**
క్రిస్మస్ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రిస్మస్ కిట్స్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి చాలా పండగలకు మన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ అని తేడా లేకుండా కులమతాలకు అతీతంగా వేడుకలను జరుపుతున్నారని పేర్కొన్నారు. నేను మంత్రిగా ఉన్నపుడు తాండూరు టౌన్‌లో క్రైస్తవులకు భవనాల నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, పాక్స్ చైర్మన్ రవి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పాక్స్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బన్సలాల్, కౌన్సిలర్ బోయ రవి రాజు, పట్లోళ్ల బాల్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోండి

**పూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
ఈ నెల 20వతేదీలోపు పట్టా పాసుపుస్తకాలు వచ్చిన రైతులు యాసంగి రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సామ్రాట్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయినవారు, ఇప్పటి వరకు ఒక్కసారికూడా రైతుబంధుకోసం ధరఖాస్తు చేసుకోనివారు సంబంధిత ఎఇఓలను కలిసి ధరఖాసు చేసుకోవాలని సూచించారు, గతంలో రైతుబంధుకోసం ధరఖాస్తు చేసుకున్న రైతులు అవసరం లేదన్నారు. రైతుబంధు కోసం ధరఖాస్తు చేసుకునే రైతులు భూమి పాస్‌బుక్ జిరాక్స్‌లేదా తహశీల్దారుడిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాఫీలను జత చేయాలని కోరారు

## తండాలకు మహర్దశ

**బషీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల పరిధిలోని నీళ్ళపల్లి నుండి నీళ్ళపల్లి తండా వరకు ఐదు వందల మీటర్ల బిటి రోడ్డు, నావల్గా రోడ్డు నుండి హంక్యానాయక్ తండా వరకు 1.5 కి.మీ, బద్లాపూర్ గ్రామం నుండి బద్లాపూర్ తండా వరకు 1కి.మీ.దూరం వరకు బిటి రోడ్డు పనుల ప్రారంభానికి శుక్రవారం నాడు సంబంధిత అధికారులు సందర్శించినట్లు ఇస్మాయిల్ పూర్ సర్పంచ్ సర్పంచ్ భర్త సూర్యనాయక్, నీళ్ళపల్లి మహేందర్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, డిసెంబర్ 23ప్రభాతవార్త**
పీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో రూ.2,30,000 లక్షల చెక్కులను లబ్దిదారులకు తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గి, దౌల్తాబాద్, మద్దూర్ మండలాలతో పాటు దోమ మండలానికి చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, నాయకులు సంజీవ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కొడంగల్ నయ్యూం, సంజీవ్‌లతో పాటు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**తాండూరు టౌన్ డిసెంబర్23,ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్భాగమైన వ్యవసాయ పరిశోధన స్థానం మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాండూరు వారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రైతుదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి.సుధాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తాండూరు రుద్రమూర్తి , హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాండూరు బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ... కంది పప్పుకు భౌగోళిక గుర్తింపు రావడం ఎంతో సంతోషదాయకమని ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన శాస్త్రవేత్తలు రైతు సంఘాలకు అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తాండూరు రుద్రమూర్తిలు మాట్లాడుతూ..రైతులు దేశానికి వెన్నెముక లాంటివాళ్లు కాబట్టి రైతు దినోత్సవంను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, సుజాత, యమునా, సందీప్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ తరపున వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారు. వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై ఉర్దూలో రాయించాలి

**కొడంగల్, డిసెంబర్ 23ప్రభాతవార్త**
ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై ఉర్దూలోను రాయించాలని మైనార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మైనార్టీ నాయకులు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ కార్యాలయాలపై తెలుగుతో పాటు ఉర్దూలోను పేర్లను తెలిపే బోర్డులను రాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వారం రోజుల్లో తహశీల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కనుల పండుగలా ఊరడమ్మ జాతర

**-సల్లంగా చూడాలంటు గ్రామదేవతకు బోనాలు**

**పెద్దేముల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలంలోని ఆత్కూర్‌లో శుక్రవారం ఊరడమ్మ జాతరను కన్నుల పండుగలా నిర్వహించారు. గ్రామదేవత జాతర సందర్భంగా అమ్మవారి ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. పిల్లపాపలను సల్లంగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. డప్పు డోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఏరుపులసాణి వినిపించిన భవిష్యవాణితో పాటు పోతురాజు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఊరడమ్మ జాతర సందర్భంగా ఆలయ సమీపంలో వెలిసిన పలు రకాల దుకాణాలతో పాటు బందువుల రాకతో ఇండ్లన్ని కళకళలాడుతు ఆత్కూర్‌లో పండుగ వాతవరణం నెలకొంది.

# కన్నతల్లి..పుట్టినఊరు..చదివిన బడిని మరవద్దు

**-ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య**
**-పాఠశాల అదనపుగదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి**
**-కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గ్రంథాలయ భవనానికి మంత్రి సబితాఇంద్రారెడ్డి శంకుస్థాపన**

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):**
సమాజంలో ప్రతి ఒక్కరు కన్నతల్లి పుట్టిన ఊరు చదివిన బడిని మరిచిపోవద్దని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో ఎన్ఆర్ఐ శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో పాఠశాలలో అదనపు గదులు నిర్మించారు. ఈ గదుల ప్రారంబోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై గదులను ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ లాంటి వారు గ్రామానికి ఒక్కరు ఉంటే గ్రామంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎంతో మంది డబ్బులు సంపాదిస్తారు కాని తమ స్వంత గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఏ మాత్రం అనుకోరని అన్నారు. స్పందించే తత్వం ఉన్నవారు ఇతరులకు సహాయం చేస్తారని తెలిపారు. తాము సంపాదించిన దాంట్లో నుంచి కొంత ఇతరులకు సహాయం చేస్తే ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. ఇతరులకు సహాయం చేయడంలో ఉన్నంత సంతోషం మరోకటి లేదని తెలిపారు. శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు తమ స్థాయికి తగ్గట్టుగ ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని పెర్కొన్నారు.

**దేశానికి దిక్సూచి కేసీఆర్....**
దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తు దేశానికి దిక్సూచిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో నూతన పాఠశాల అదపను గదుల ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ఇంతకు ముందు ఎప్పుడు లేని విదంగా విద్యాపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. మన ఊరు..మన బడి కార్యక్రమం ద్వార 12 విభాగాలలో పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు 7వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆమె వివరించారు. రాష్ట్రంలో గల 26వేల పాఠశాలలకు గాను 9వేల పాఠశాలలో మన ఊరు..మన బడి కార్యక్రమాలు మొదటి విదతగ జరుగుతున్నట్లు తెలిపారు. విదతల వారిగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించనున్నట్లు ఆమె పెర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రైతుబందు పథకం ద్వార 65వేల కోట్లను అందించినట్లు ఆమె తెలిపారు. రైతులకు అందిస్తున్న రైతుభీమా కోసం 14వందల కోట్లను ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఇన్సురెన్సు వారికి చెల్లిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో మహిళలు బిందెలు పట్టుకుని బయటకు రావద్దని మిషన్ భగీరథ ద్వార ఇంటింటికి నీరు అందిచినట్లు వివరించారు. ఎంతో ముందు చూపుతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న వ్యక్తి కేసీఆర్ ఒక్కడేనని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఆర్‌డీఓ రాజేశ్వరి, ఎంపిపి యాదమ్మ, జడ్పి వైస్ చైర్మన్ గణెష్, జడ్పిటీసీ బగారు స్వరూప, తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ మహెష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ పురపాలిక కేంద్రంలో**
**గ్రంథాలయ భవనానికి మంత్రి సబితారెడ్డి శంకుస్థాపన**

**కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలో రూ.75లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన గ్రంథాలయ భవనానికి స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కొత్తూర్ పురపాలక చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషి ఫలితంగానే ఈ గ్రంథాలయ నిర్మాణం సహకారమవుతుందన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రంథాలయ నిర్మాణం సీఎం కేసీఆర్ యొక్క అభిమతమన్నారు. అందులో భాగంగానే ఈ గ్రంథాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 80వేల ఉద్యోగాల కోసం పోటిపడే గ్రామీణ యువత పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలో భారీ స్థాయిలో డబ్బులు వెచ్చించి చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఈ పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే గ్రామీణ యువతకు అనుగుణంగా ప్రతి గ్రంథాలయంలో ఈ పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగాలకోసం పోటిపడే గ్రామీణ యువతకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వరి, తెలంగాణ గ్రంథాలయ చైర్మెన్ ఆయాచిత శ్రీధర్, గ్రంథాలయ జిల్లా అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, ఎంపీపీ పిస్నింటి మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ అనితశ్రీనివాస్ గౌడ్, చంద్రకళరాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, మాదారం నరసింహగౌడ్, వీరమోని హేమ దేవేందర్‌ముదిరాజ్, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాజీ ఎంపీటీసీ బ్యాగరి యాదయ్య, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, కమ్మరి జనార్దన్‌చారి, తహసీల్దార్ రాములు, నాయకులు ఆంజనేయులుగౌడ్, రవినాయక్, జోగు బాల్‌రాజ్, విష్ణుమూర్తి, బండి శ్రావణ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

# డంపింగ్ యార్డు ఎత్తివేతకై...బిఆర్ఎస్ పార్టీ ఒకరోజు నిరాహారదీక్ష



నిరాదీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



దీక్షలో కూర్చున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మద్దతు దారులు

**ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణ సమీపంలోని గుర్రంగుట్ట బిసి కాలనీలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టింది. ఒకరోజు దీక్షకు పలువురి నుండి మద్దతు లభిచండంతో దీక్ష విజయవంతమైందని నిర్వహకులు తెలిపారు. మద్దతుదారులు డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జనావాసాలలో చెత్త సేకరణ కేంద్రం ఏమిటని వారు ప్రశ్నించి, పోగు చేస్తున్న వ్యర్థాలతో ప్రజల జీవితాలు అనారోగ్య పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రం గుట్టలో సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్, జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ గుర్రంగుట్ట బిసి కాలనీ బచావో-డంపింగ్ యార్డు హటావో పేరుతో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టింది. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని నిరాహారదీక్షను చేపట్టారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ఉదయం 10 గంటల తరువాత నిరాహారదీక్ష ప్రారంభించారు. దీక్షలో మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ నేనావత్ పత్యానాయక్, అప్పం శ్రీను, సయ్యద్ ఖలీల్, ఎంగలి రఘు, టి. రామకృష్ణ, గుత్తి బాలస్వామి, జంతుక కిరణ్, రాములు, వస్పుల రంజిత్, సభావట్ శ్రీను, రమేశ్‌నాయక్, పూసలి భాస్కర్‌తోపాటు పలువురు కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు. శిబిరానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు, కడ్తాల జడ్పిటీసీలు అనురాధపత్యానాయక్, జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్, తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, మండల రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టనారాయణలు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం శిబిరంలో దీక్షకు మద్దతు తెలిపి డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈసంధర్భంగా పత్యానాయక్‌తోపాటు పలువురులు మాట్లాడుతూ జనావాసాల మధ్య డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడం దురదృష్టకరమన్నారు. డంపింగ్ యార్డుకు తరలిస్తున్న వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతూ బిసి కాలనీవాసులతోపాటు సమీప గుర్రం గుట్ట కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన జంతువులను సైతం డంపింగ్‌యార్డులో వేస్తుండడం బాధాకరమని, కుళ్ళిపోయిన జంతువుల నుండి దుర్వాసన భరించలేకపోతున్నారని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నట్లు పత్యానాయక్ తెలిపారు. పట్టణంలో సేకరిస్తున్న వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, జంతువుల కళేభరాలతో నానా అవస్థలు పడుతున్నట్లు ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. పేదలు అధికంగా ఉండే ఈప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం మరీ దారుణమన్నారు. డంపింగ్ యార్డు సమీపంలోనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉందని, చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు నిరసన శిబిరంలో అన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం, అధికర గణం వెంటనే స్పందించి పట్టణ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమళ్ళ సుభాష్, రమేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, ఎనుమల రమేశ్, వడ్డెమోని శివకుమార్, లండం యాదయ్య, జంతుక అల్లాజి, కొమ్ము ప్రసాద్, యాదగిరి, జంతుక పర్వతాలు, జంగయ్య, గిరి, అరుణ్, శ్రీను, మద్దూరి ఆనంద్, లాలయ్య, శ్రీనునాయక్, ధారయాదయ్య, పురుషోత్తం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే :** దీక్షకు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ హాజరై సంఘీభావం ప్రకటించారు. నివాసాల మధ్య ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు సరైంది కాదన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతరలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి



ముద్దాయిపేట శ్రీ రేణుక అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ తదితరులు

**యాలాల డిసెంబరు 23,ప్రభాతవార్త :**
యాలాల మండల పరిధిలోని ముద్దాయిపేట శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతరలో శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారి దర్శించుకున్న ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతియోటా జరిగే ముద్దాయిపేట ఎల్లమ్మ అమ్మవారి తిరునాళ్లలో మహేందర్‌రెడ్డి కుటీంభికులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీగావస్తోంది. ఈ సందర్భంగ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధితో పాటు గ్రామం నుంచి ఆలయం వరకు రోడ్డు, మంచినీటి కల్పనకు ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునితామహేందర్‌రెడ్డిలు కృషి చేయడం జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్సీతో పాటుబిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, మాజీ జడ్పీటిసి సభ్యులు సిద్రాల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రవిగౌడు, సర్పంచులు భీమప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో లక్ష్మీనారాయణపూర్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మారెడ్డి మృతి

**-నివాళులర్పించిన ఎంపిపి,సహోద్యోగులు**



గ్రామ కార్యదర్శికి నివాళులర్పిస్తున్న ఎంపిపి బాలేశ్వర్ గుప్తా తదితరులు

**యాలాల డిసెంబరు 23,ప్రభాతవార్త :**
యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మారెడ్డి శుక్రవారం అనారోగ్యంతోమృతి చెందాడు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి రెండు నెలల క్రితం యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామ పంచాయతీలో సెక్రెటరీగా విధుల్లో చేరారు. జోనల్ ప్రకారం బదిలీపై వచ్చిన ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసాడని తెలిసింది. విషయం తెలుసుకున్న ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, తోటి సిబ్బంది మండల పరిషత్ కార్యలయ ఆవరణలో లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అందరితో కలవిడిగా ఉంటూ కార్యదర్శిగా ప్రజలకు సేవ చేసే సెక్రెటరీ ఆకస్మిక మృతి తీరనిలోటని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు మండల పరిషత్ సిబ్బంది, సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు. మృతునికి భార్యఇద్దరు పిల్లలున్నారు.

## వాహనదారులు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి

**-డిఎస్‌పి కరుణాసాగర్‌రెడ్డి**

**కుల్కచర్ల;డిసెంబర్ 23,ప్రభాతవార్త :**
వాహనదారులు భాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని డిఎస్‌పి కరుణాసాగర్‌రెడ్డి, సిఐ వెంకట్రామయ్య, ఎస్ఐ గిరి అన్నారు. శుక్రవారం వికారాబాద్‌జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్టన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులుతారసపడితే 100 కు సమాచారం ఇచ్చి నేరాల అదుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో పేదలు ఎక్కువగా ఉన్నారని ప్రతి కుటుంబంలోనూ ఇంటి పెద్ద కష్టార్జితం పైనే కుటుంబ పోషణ కలిగి ఉందని బయటికి వెళ్లినపుడు వాహనదారులు హెల్మెట్ తప్పనిరిగా ధరించి తమ ప్రాణాలను కాపాడుకుని కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా సరియైన ధృవపత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్‌తో పాటు ట్రాఫిక్ చలాన్లు క్లియర్‌గా ఉండాలని వారు సూచించారు. కుల్కచర్ల గ్రామం వివాదరహిత గ్రామంగా పేరుగాంచిందని పోలీసులకు సహకరించి ఆపేరు నిలబెట్టుకోవాలని సూచించారు. అంగడిబజార్ ప్రాంతంలో పలువురి వాహనాలు, తనిఖీ చేయగా ధృవపత్రాలు లేని ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు దోమ, పరిగి, చన్‌గోముల్ తదితర 7 మండల పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌లో ఏయూకు అవార్డులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఎన్ఎస్ఎస్ రాష్ట్ర యువజన ఉత్సవంలో ఏయూ వాలీంటర్లు ఉత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. కాళోజీ నారాయణరావు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ఈపోటీలో ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు పాల్గొని పలు అంశాలలో అవార్డులు పొందారు. ప్రసంగంలో పి.మానస, డిబేట్‌లో సల్మా, భరత్, క్విజ్‌లో అభిషేక్, శివకైలాస్, సుమంత్, యూత్ పార్లమెంట్‌లో సల్మా, వ్యాసరచనలో శాంతశ్రీ, కవిత రచనలో జహీరుద్దిన్, ఎగ్జిబిషన్‌స్టాల్‌లో విఘ్నేష్, సింధులు కాళోజీ నారాయణరావు వర్సిటీ అధికారుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం ఏయూలో అవార్డులు పొందిన ఎన్ఎస్ఎస్ వాలీంటర్లను, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.చెన్నకేశ్ మల్లేశ, కంటింజెంట్ లీడర్ యూనిట్-2 పీఓ పి.నవీన్‌లను ఏ యూ ఉపకులపతి రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌పాతిమాలు అభినందించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా సమయంలో అభివృద్ధి కొంత కుంటుపడినా సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఆపలేదని వివరించారు. ఇటీవల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిటీ రోడ్ల పునర్నిర్మాణం, గ్రామాల్లోని అంతర్గత సిసి రోడ్లనిర్మాణానికి నిధులు మంజూరి చేశామని, ఇట్టి పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. గ్రామాల్లో గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషితోపాటు, స్థానిక సమస్యల పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని సూచించారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న కరెంటు సమస్యలను పరిష్కరించేందుకు తాను కొన్ని నిధులను వెచ్చించి, అధికారులు, ప్రజా ప్రతినిధులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి నీటిసమస్య ఉండకుండ చూడాలని, మన ఊరు, మనబడి కార్యక్రమాలను త్వరలో పూర్తిచేయాలని ఆదేశించారు. అంతకు ముందు సభలో గ్రామాల్లో కొత్తగా నిర్మించిన ఇండ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఇవ్వాలని, పెద్ద ఉమ్మెంతాల్, మేడికొండ గ్రామాల సర్పంచులు శ్రీధర్‌గుప్త, అనంతరెడ్డిలు సభదృష్టికి తేగా మెటీరిల్స్ ఇస్తామని ఎఇ నర్సింలు తెలిపారు. దేవనోనిగూడలో రేషన్ డీలర్‌ను నియమించాలని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న కోరగా త్వరలో నియమిస్తామని తహశీల్దారు మోహన్ వివరించారు. ఇండ్లమధ్య ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను వేరే స్థలానికి మార్చాలని నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్ పెంటమ్మ సభదృష్టికి తేగా ఎమ్మెల్యే కలుగజేసుకొని త్వరలో ఈసమస్యను పరిష్కరించాలని విద్యుత్తు ఎఇని ఆదేశించారు. అంగడి చిట్టంపల్లి నుండి కండ్లపల్లికి రోడ్డు వేయించాలని ఎంపిటిసి నాగమణి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మేఘమాలగుప్త, వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, ఎంఇఓ హరిశ్చంద్ర ఎంపిటిసిలు సల్మాబేగం, లక్ష్మణ్, ఆరీఫ్, యాదమ్మ, సర్పంచులు, రామస్వామి, పాపయ్య, రాములు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





పూడూరు మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పక్కన ఎంపిపి మల్లేశం, జడ్పీటీసి మేఘమాల తదితరులు

## అటవీ భూమిలో అక్రమంగా మొరం తవ్వకాలు

**- ఇద్దరు ఎంపిటిసిలు.ఒక సర్పంచ్ ప్రమేయం- నిద్రావస్థలో అటవీశాఖ అధికారులు**

**బషీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి కొడంగల్ నియోజకవర్గం పాటిమీదిపల్లి (రుద్రారం) గ్రామ పరిధిలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. పొలానికి వెళ్లేందుకు దారి ఏర్పాటు కోసం బషీరాబాద్ మండల పరిధిలోని మర్పల్లి గ్రామ పరిధిలో గల అటవీ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు రోజులు మొరం తవ్వకాలు జరిపిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఎఫ్.ఆర్.ఓ శ్యామ్‌సుందర్, ఎస్ఐ అన్వార్ ఖాన్ సిబ్బందితో కలిసి మంగళవారం నాడు మార్పల్లి గ్రామానికి వెళ్ళి మొరం మట్టి తవ్వకాలు చేపట్టిన స్థలాన్ని పరిశీలించారు. మార్పల్లి సర్పంచ్ నీలమ్మ భర్తతో మాట్లాడి అక్రమంగా మట్టి తవ్వకాలు చేసిన వారి వివరాలు తెలుసుకున్నారు. అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపిన వారిలో ఇద్దరు ఎంపిటిసిలు, ఒక సర్పంచ్ పలువురు నాయకుల పేర్లు ఉన్నట్లు విశ్వసనియా సమాచారం. అధికార పార్టీకి చెందిన వారు కావటంతో ఎవరేం చేయలేరాని అక్రమార్కులు ధీమావ్యక్తం చేస్తున్నారని మార్పల్లి గ్రామస్థులు ఆరోపించారు. మార్పల్లి, పర్వత్ పల్లి గ్రామాలతో పాటు పొలానికి వెళ్ళడానికి దారి ఏర్పాటు కోసం 300 నుండి 500 ట్రిప్పులు మొరం మట్టిని అక్రమంగా తరలించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఉండటంతో జిల్లా ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో చూడాలి.



## నంది వనపర్తిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమ దృశ్యం

**యాచారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జాపాల శ్రీకాంత్ మృతి చెందడంతో రూ. 2 లక్షలు భీమా చెక్కును నామిని శ్రీకాంత్ తల్లి భూదేవికి అందజేశారు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు భీమా చేయించుకోవాలని మేనేజర్ కళ్యాణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఐకెపి సిబ్బంది, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.